## స్థూలం నుంచి సూక్ష్మం వైపు - Quantum Vision

మనం మామూలుగా శరీరం అవయవాలతో తయారైందని భావిస్తాం. కానీ మనం ఎప్పుడైనా కింద పడితే, ఎముకలు విరిగాయా లేదా అని తెలుసుకోవడానికి ఎక్స్‌రే (X-ray) తీయిస్తాం. ఈ ఎక్స్‌రే లో కేవలం ఖాళీలో ఉన్న ఎముకలు మాత్రమే కనబడతాయి, ఖాళీలో ఉన్న అవయవాలు కనబడవు. అలాగే శరీరంలో ఏదైనా గడ్డ ఉంటే క్యాన్సరా కాదా అని తెలుసుకోవడానికి పెట్ స్కాన్ (Pet Scan) చేయిస్తాం. ఈ పెట్ స్కాన్ లో మనకు ఖాళీలో ఉన్న ఎముకలు ఏమాత్రం కనబడవు, కేవలం ఖాళీలో ఉన్న కణాలు (Cells) మాత్రమే కనబడతాయి.

అలాగే ఈ కణాలు దేనితో తయారైనాయి? ఈ కణాలు అణువులతో తయారైనాయి. ఇక్కడ ఒరిజినల్ ఏంటి, డూప్లికేట్ ఏంటి? ఖాళీలో ఉన్న అవయవాలు ఒరిజినలా, ఖాళీలో ఉన్న అణువులు ఒరిజినలా? వాస్తవానికి ఇక్కడ ఒరిజినల్ - ఖాళీలో ఉన్న అణువులు, డూప్లికేట్ - ఖాళీలో ఉన్న అవయవాలు.

అలాగే అణువులు దేనితో తయారైనాయని తెలుసుకోవడానికి దాని లోపలికి వెళ్లి క్వాంటం సైంటిస్టులు చూసినప్పుడు, అందులో 99% నిరాకార శక్తి, 1% మాత్రమే ఆకారం ఉంది అని తెలుసుకున్నారు. మళ్లీ ఇక్కడ ఒరిజినల్ ఏంటి అని మనల్ని మనం ప్రశ్నించుకుంటే, అప్పుడు ఒరిజినల్ ఖాళీలో ఉన్న అణువులు కాదని, ఒరిజినల్ ఖాళీ లేదా నిరాకారం మాత్రమేనని, అదే రకరకాల ఆకారాలలో ఉన్నట్టు కనబడుతోందని (One existence appearing as many) మనకు తెలుస్తుంది.

### Nobel Prize in Physics 2023

పరమాణువులోని కేంద్రకం చుట్టూ ఎలక్ట్రాన్లు తిరుగుతూ ఉంటాయి. వీటి కదలిక చాలా వేగంగా ఉంటుంది. అందువలన వాటిని అప్పటికప్పుడు పరిశీలించడం కుదరదు. పియర్ ఫెరెంక్ యాన్ ల పరిశోధనల వలన ఈ ఇబ్బందులు తొలగిపోయాయి. వీరు ఆటో సెకండ్ల పాటు మాత్రమే మనుగడలో ఉండే కాంతి తరంగాలను సృష్టించారు. ఒక ఆటో సెకండ్ అంటే సెకనులోని 100 కోట్ల వంతులో 100 కోట్ల వంతు. కదిలే రైలును సాధారణ కెమెరాతో ఫోటో తీయడానికి ప్రయత్నిస్తే, అస్పష్టమైన చిత్రమే వస్తుంది. హై షట్టర్ స్పీడ్ కెమెరా మాత్రం రైలు కదలిక దృశ్యాన్ని స్తంభింపజేసి, మెరుగైన దృశ్యాన్ని అందిస్తుంది. అదే రీతిలో పియర్ ఫెరెంక్ యాన్ ల పరిశోధన కారణంగా ఉత్పన్నమౌతున్న స్వల్ప స్థాయి కాంతి తరంగాలు, పరమాణువులోని ప్రక్రియ చిత్రాలను (photos, images) అందిస్తున్నాయి. వీటి వల్ల ఒకింత అస్పష్టంగానైనా ఎలక్ట్రాన్లను శాస్త్రవేత్తలు చూడగలుగుతున్నారు.

(Nobel Prize in Physics 2023 to Pierre Agostini, Ferenc Krausz and Anne L'Huillier.)

దీని ప్రకారం మనకు ఏం అర్థమవుతోంది, శాస్త్రవేత్తలు పరమాణువులను స్పష్టంగా చూడలేకపోతున్నారని. ఎందుకంటే అవి చాలా స్పీడ్ గా కదులుతాయి కాబట్టి. ఇంత స్పీడుగా తిరుగుతున్న కణాలను లేదా అణువులను ఫోటోలో చూసి, ఇవి మంచి కణాలని ఇవి చెడ్డ కణాలని స్పష్టంగా చెప్పడం అసంభవమని, అలాగే వాటిని కదలకుండా ఆపడం కూడా అసాధ్యమని ఇక్కడ గ్రహించండి. అలాగే ఎలక్ట్రాన్‌లకు మరియు ప్రోట్రాన్‌లకు మధ్య దూరం 3 కిలోమీటర్లు ఉంది అని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కాబట్టి 1% మాత్రమే ఉన్న పదార్థాలను లేదా కణాలను లేదా అణువులను వదిలేసి, 99% ఉన్న నిరాకారాన్ని గట్టిగా పట్టుకోండి.

## Pure Energy-Pure Consciousness

అంటే మీరు వాస్తవాన్ని (Original) పట్టుకొని అవాస్తవాన్ని (Duplicate) వదిలేయండి. ఈ డూప్లికేట్లు వాస్తవంగా లేవు, ఉన్నాయని మనం నమ్ముతున్నాం అంతే. అంటే నామరూపక్రియలు, కష్టసుఖాలు, గెలుపోటములు, శరీర అవయవాలు, ఆరోగ్య అనారోగ్యాలు, ఇలా విశ్వంలో ఉన్న అన్ని కూడా ఉన్నాయనేది ఒక భ్రమ (Illusion) మాత్రమే, ఒక నమ్మకం మాత్రమే, వాస్తవానికి ఉన్నది ఇక్కడ కేవలం నిరాకారం (Pure energy, Pure Consciousness) మాత్రమే. కనుక ఈ నిరాకారమే రకరకాల తాత్కాలిక రూపాల్లో ఉన్నట్లు కనబడుతోందని (Temporary Forms) ఇక్కడ గ్రహించండి.

అంటే ఇక్కడ కళ్ళు అంటే ఇంద్రియాలు సరిగ్గా పని చేయట్లేదని, వాస్తవాన్ని చూపించట్లేదని మనం ఒప్పుకుంటున్నాం. వీటివల్ల మనకు ఈ సృష్టి రహస్యం అర్థం కావట్లేదు. అందుకే మనం సూక్ష్మమైన అద్దాలు కలిగిన ఎక్స్‌రేలను, పెట్ స్కాన్లను ఉపయోగించుకుంటున్నాం. వీటి ద్వారానే ఇది మంచి అని ఇది చెడు అని నిర్ధారించుకుంటున్నాం. అయినప్పటికీ వీటివల్ల మనకు శాశ్వతమైన పరిష్కారం లభించట్లేదు. ఎందుకంటే ఈ మంచి చెడులు స్థిరంగా (Stable) ఉండకుండా ఎప్పుడు మారుతూనే పరివర్తన చెందుతూనే ఉంటాయి (Always Changing Mutating Transforming). వీటిని గట్టిగా పట్టుకోవడం వలన మనం సమతుల్యతను (Balance) కోల్పోయి ఎప్పుడు అసమతల్యంగానే (Imbalance) ఉంటాం.

ఎలాగూ మనకు సూక్ష్మంగా చూడాలనే తపన ఉంది కాబట్టి, ఇప్పటి నుంచి మరింత సూక్ష్మంగా చూడగలిగే టాలెంట్ కలిగి ఉన్న క్వాంటం అద్దాలతోటి (Quantum Vision) ఈ ప్రపంచాన్ని చూద్దాం. అంటే స్థూలమైన ఇంద్రియాలతో కాకుండా, సూక్ష్మమైన ఇంద్రియాలతో అనగా అంతటా వ్యాపించి ఉన్న ఇంద్రియాలతో ఈ ప్రపంచాన్ని చూద్దాం. అప్పుడే మనకు శాశ్వతమైన (Permanent Eternal) పరిష్కారం లభిస్తుంది.

అంటే క్వాంటం అద్దాలతోటి ఈ ప్రపంచాన్ని చూస్తే శాశ్వతంగా ఉన్న శక్తి-చైతన్యం మాత్రమే వాస్తవంగా ఉందని తెలుస్తుంది.

అనగా మీరు పరిమితంగా ఉంటూ పరిమితమైన ఇంద్రియాలతో ప్రపంచాన్ని చూస్తే మనకు కష్టమో లేదా సుఖమో అనుభవంలో ఉంటుందని, అలా కాకుండా మీరు అపరిమితమౌతూ అపరిమితమైన ఇంద్రియాలతో ఈ ప్రపంచాన్ని అనుభూతి చెందితే, ఈ కష్టమే ఈ సుఖమే, ఈ ద్వంద్వ ప్రపంచమే ఈ కలియుగమే - దివ్యమైన ప్రపంచంగా, బ్రహ్మానందంగా లేదా సచ్చిదానంద స్వరూపంగా ఉందని అనుభవపూర్వకంగా తెలుసుకుంటాం.

అందుకే దృష్టిని బట్టి సృష్టి అన్నారు. మీరు పరిమిత దృష్టితో లేదా స్థూల దృష్టితో ప్రపంచాన్ని చూస్తే, పరిమిత అనుభవాలే ఉంటాయని; అపరిమితమైన దృష్టితో లేదా సూక్ష్మ దృష్టితో ప్రపంచాన్ని మీరు చూస్తే, కేవలం బ్రహ్మానందమే ఏకత్వమే మిగిలి ఉంటుందని ఇక్కడ గ్రహించండి.

అనగా మీరు ఏకత్వంతో ఏకమై ఉంటూనే త్రిగుణాలను కూడా సమదృష్టితో చూడడంలో నిష్ణాతులైతే, మీరు ఏ అనుభవం అంటే ఆ అనుభవాన్ని వెంటనే సృష్టి చేసుకోగలుగుతారని ఇక్కడ గ్రహించండి.

ఈ సృష్టిలో కదలని శక్తి చైతన్యం 50%, అన్ని వైపులా కదిలే నిరాకార శక్తి-చైతన్యం 49%, శక్తి-చైతన్యంతో తయారైన నామరూపక్రియలు 1% ఉంటాయి. అంటే నిరాకారం 99% - ఆకారాలు 1%; కదిలేవి 50%, కదలనిది 50% ఉంటాయన్నమాట. ఈ నిరాకార శక్తి-చైతన్యం యొక్క కలయికను సచ్చిదానంద స్వరూపం అని కూడా అంటారు. ఈ సచ్చిదానంద స్వరూపం అనేది అక్షయపాత్ర లాంటిది. కనుక ఈ స్థితితో మీరు ఏకమై ఉన్నప్పుడు ఏది అనుకుంటే అది వెంటనే ప్రత్యక్షమౌతుంది.

కాబట్టి మీరు స్థూలం నుండి సూక్ష్మం వైపు ప్రయాణం చేసి, అంటే పదార్థము లేదా రూపము ⇌ కణాలు⇌ అణువులు ⇌ పరమాణువులు ⇌ దైవకణము ⇌ శక్తి (From Physical Matter ⇌ Cells ⇌ Molecules ⇌ Atoms ⇌ Subatomic particles ⇌ God Particles ⇌ Energy), అత్యంత సూక్ష్మంగా ఉన్న నిరాకరశక్తితో రోజు వీలైనంత సమయం ఏకమై ఉండండి. ఇలా నిరాకారశక్తితో ఏకమై ఉన్నప్పుడు, మీకు కావలసినది మీరు ఎంపిక చేసుకొని, అలాగే అది మీ స్థూలజగత్తులో ప్రత్యక్షం అవుతున్నట్టు అనూభూతి చెందుతూ, తిరిగి స్థూల ప్రపంచంలోకి మీరు ప్రవేశించండి.

అంటే పాత కర్మలను అంటే మంచి-చెడు అనుభవాలను అనంతంలో కలపడానికి, కొత్త అనుభవాలను ఎంపిక చేసుకోవడానికి, స్థూలం నుండి (Matter) ⇌ సూక్ష్మం వైపు (Energy), అటు⇌ఇటు ఎరుకతో ప్రయాణం చేయడంలో మీరు నిష్ణాతులవ్వాలని ఇక్కడ గ్రహించండి.

**క్వాంటం కంప్యూటర్స్ మనల్ని శారీరకంగా మానసికంగా ఆర్థికంగా బాంధవ్యపరంగా ఆధ్యాత్మిక పరంగా ఎలాంటి సమస్యలను సృష్టిస్తోంది అనే విషయం తెలుసుకోవడానికి ఇక్కడ క్లిక్ చేయండి..

https://youtube.com/playlist?list=PL7sfndcUtXfnC99272N055-GHzU17SZuU&si=2huCfajt6f2wS9w6</a>

** ఈ లింక్‌ని క్లిక్ చేసి ఆడియోలు వరుసగా వింటే మరియు టాపిక్స్ చదివితే, మీకు న్యూఎనర్జీ-అద్వైతం కాన్సెప్ట్ స్పష్టంగా అర్థమవుతుంది. **http://darmam.com/important-topics.html**

**విరాళాలు**

ఈ న్యూ ఎనర్జీ కాన్సెప్ట్‌ను ఆచరించి లబ్ధి పొందినవాళ్ళు మరెవరైనా విరాళాలు ఇవ్వదల్చుకుంటే, ఈక్రింద చెప్పిన బ్యాంక్ ఎకౌంట్‌లో డబ్బులు వేయగలరు. మీ సహాయం న్యూ ఎనర్జీ జ్ఞానాన్ని చాలామందికి పంచడంలో మాకు ఉత్తేజాన్ని, ప్రోత్సాహాన్ని అందిస్తుంది. A/C Detalis: P.Sreedhar, SBI A/C No: 30603897922, Branch: Hanumakonda, IFSC Code: SBIN0003422. Mobile No: 9390151912. This number also has GooglePay and PhonePe.